జిల్లాల సమాహారం

మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

28 మంగళవారం, నవంబర్ 2023 పేజీలు :04



# తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు ఆగలేదు

2లో





# తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు ఆగలేదు

మొదటి పేజీ తరువాయి



**మొయినాబాద్:నవంబర్ 27(మరో ఉదయం):**

మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ ప్రచారం నిర్వహించారు. భీమ్ భరత్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రైతుల ఆత్మహత్యలు ఆగలేదని, నిరుద్యోగుల ఆత్మహత్యలు సైతం పెరుగుతున్నాయని అన్నారు. ఈ దేశంలో రైతులకు బేడీలు వేసి జైలుకు తరలించిన దుర్మార్గమైన ప్రభుత్వం బిఆర్ఎస్ అని విమర్శించారు. మేడిపల్లి, మోత్కుపల్లి ,చిలుకూరు ,పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా వేల సంఖ్యలో స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి పాల్గొన్నారు. జనం గుండె చప్పుడు తెలిసిన జననేతకు జననిరాజనం పలికిన కాంగ్రెస్ నాయకులు.చిలుకూరు గ్రామంలోని మెతోడిస్ట్ చర్చిలో ప్రత్యేకంగా భీమ్ భరత్ గెలుపు కోసం ప్రార్థించగా చర్చిలో ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన చిల్కూర్ గ్రామం లో %దీ.జీూ%.పార్టీకి చెందిన చందానగర్ గ్రామ ప్రెసిడెంట్ హరేందర్ గౌడ్ , చిలుకూరు గ్రామ బిజెపి కార్యకర్తలు ,అనంతరం కమ కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మరో 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలపై విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని. ఈ సమావేశం లో పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ గెలుపు కోసం కృషి చేస్తున్న ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా అవినీతి కెసిఆర్ ను, వారి తాబేదార్ల ను గద్దె దించాల్సిన ఆవశ్యకతను ప్రజలకి తెలపాలని కోరారు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సమాజానికి హామీల గురించి ప్రత్యేకంగా వివరించాలని కోరారురానున్న ఎన్నికల్లో భీమ్ భరత్ ను గెలిపిస్తే నే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దోపిడి దౌర్జన్యాల కబ్జాల తెలంగాణ మనకొద్దని సస్యశ్యామలంగా ఉండే ఇందిరమ్మ రాజ్యమే కావాలని ఆయన అన్నారు.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని నాడు తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇస్తానన్న హామీని ఇచ్చి చూపించిందన్నారు . చిలుకూరు గ్రామంలో వేల సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం చూసి కాంగ్రెస్ గెలుపు ఖరారు అయిందన్నారు .







మరో ఉదయం

# తమ గ్రామంలో ఒక్కరికి దళిత బంధు రాలే

**మొయినాబాద్:నవంబర్ 27(మరో ఉదయం):** ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ను ఓడించాలని శ్రీరామ్ నగర్ కు చెందిన మానుక ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు.పోరాడి సాధించుకునే తెలంగాణలో రైతులకు నిరుద్యోగులకు సాధారణ శ్రామికులకు కార్మికులకు రైతులకు రైతు కూలీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు .కాలే యాదయ్య ఎమ్మెల్యేగా గెలిచి తమ గ్రామానికి కనీసం రోడ్డు వేయలేదని ఆరోపించారు.పది సంవత్సరాలు అవుతున్న తమ గ్రామంలో ఒక్కరికి దళిత



బంధు రాలేదని ,బీసీ బందు రాలేదని. ఆరోపించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు సబ్సిడీలు కింద వ్యవసాయ పనిముట్లను లక్షల రూపాయల ఖరీదైనవి మంజూరు చేసే వారన్నారు.నీరు వృధా కాకుండా డిప్పర్లను ఉచితంగా ఇచ్చిందని పేర్కొన్నారు . బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రైతుబంధు ఇచ్చి మేము రైతులను గొప్పగా చేశామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు రైతులు వ్యవసాయం చేయలేదా కేవలం తెలంగాణ వచ్చినంకనే తెలంగాణలో రైతులు వ్యవసాయం చేస్తున్నారా అని ప్రశ్నించారు. సమాసమాజ నిర్మాణం కోసం అనునిత్యం తపన పడిన గొప్ప నాయకుడు చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య కు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నరాని తెలిపారు.

# కార్తీక పౌర్ణమి పరమపవిత్రం

## శివుడికి అభిషేకాలు..విష్ణువుకు వ్రతాలు

## వేములవాడలో పెరిగిన రద్దీ

**వేములవాడ,నవంబర్ 27(మరో ఉదయం):** కార్తీక మాసం అటు శివుడికి, ఇటు విష్ణువుకు ఈ మాసం ఎంతో పవిత్రమైనది కావడంతో కార్తీకంలో ఆయనకు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. వేములవాడలో రద్దీ పెరిగింది. భక్తులు ఉదయం నుంచే స్వామి దర్శనానికి బారులు తీరారు. ముఖ్యంగా పౌర్ణమి నాడు వ్రతాలు, అభిషేకాలు నిర్వహిస్తే మరీ మంచిదని పురాణాలు చెబుతున్నాయి. అలాగ విష్ణువు అలంకార ప్రియుడు. ఈ మాసంలో ఆయనకు నిత్యం పూజలు, అలంకారాలు చేసి ఆరగింపులు చేయాలి. చాలామంది కార్తీకంలో సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరిస్తారు. అందుకే కార్తీకం పౌర్ణమి నాడు అటు శివాలయాలు, ఇటు వైష్ణవాలయాలు కిటకిటలాడుతాయి. కార్తీకం అంటేనే వ్రతాలు,నోములు, అభిషేకాలకు ప్రత్యేక మాసంగా గుర్తుంచుకోవాలి. ఈ మాసం పరమ పవిత్రంగా పురాణాలు పేర్కొంటున్నాయి. కార్తీకంలో అన్నిరోజులు పవిత్రమే కనుక సూర్యోదయానికి పూర్వమే స్నానాదులు పూర్తి చేసుకొని శివదర్శనం చేసుకొని శివనామస్మరణతో అభిషేకాలు నిర్వహించాలి. రాత్రివేళలో శివలింగానికి పూజలు చేస్తూ జాగరణ చేయాల్సి వుంటుంది. పూజా విధానం, మంత్రాలు తెలియకపోయినప్పటికీ ఉపవాసం, జాగరణం, బిల్వార్చన, అభిషేకంలాంటి వాటిలో పాల్గొంటే చాలు శివానుగ్రహం లభిస్తుంది. సముద్రా, నదీ స్నానాలకు కూడా ఇది పరమ పవిత్రమైన మాసం. కార్తీకమాసం ప్రారంభం కావడంతో తెలుగు రాష్ట్రాలు శివనామస్మరణంతో మార్మోగుతున్నాయి. శివుడిని అభిషేకిస్తే పాపాలు హరిస్తాయని పురాణ ప్రవచనం. అందుకే కార్తీకంలో అభిషేకంతో శివుడిని ప్రసన్నం చేసుకోవాలని మన రుషులు ఆదేశించారు. ఈ మాసంలోల చేసే పూజల వల్ల జీవితాంతం చేసిన పాపాలను హరించుకోవచ్చని చెబుతారు. యావత్ సృష్టిని నడిపించే ఆ శంభుడే అనంత భక్త కోటి కోసం శివలింగంగా ఆవిర్భవించి మనకు సన్మార్గం ఉపదేశించాడని కూడా చెబుతారు. శివ అన్న పదానికి మంగళకరం.. శుభప్రదం అని అర్ధం. కైలాసనాథుడైన ఆ పరమేశ్వరుడిని ఉపవాసంతో అభిషేకించి ఫలమో, ప్రాదమో సమర్పించుకుంటే సకల పాపాలు హరిస్తాయి. ప్రపంచంలో అన్ని దేవతామూర్తులను వారి రూపాల్లోనే కొలుస్తాం. అయితే చంద్రశేఖరుడిని మాత్రం లింగంగా పూజించడం ఒక విశిష్టత. నిండు మనస్సుతో, భక్తితో పిలిస్తే చాలు ఆ లింగమూర్తి మనకు ప్రత్యక్షమవుతాడు. సమస్త జగత్తును దహించి వేసేందుకు సిద్ధమైన హాలాహలాన్ని గొంతుకలో దాచుకున్న నీలకంఠుడు. సహధర్మచారిణికి తన శరీరంలో అర్ధభాగమిచ్చిన అర్ధనారీశ్వరుడు రుద్రాక్ష స్వరూపుడు. అందుకే రుద్రాక్షలు కూడా సాక్షాత్తు పరమేశ్వర స్వరూపం. రుద్రాక్షలకు అంత మహత్యమెలా వచ్చిందన్న దానిపై దేవీ భాగవతంలో పూర్తిగా పొందుపరిచారు. త్రిలోక సంచారి నారద మునీంద్రునికి నారాయణ మహర్షి రుద్రాక్షల పవిత్రత గురించి విశదీకరించాడు. రాక్షస సంహారం అనంతరం త్రినేత్రాలను మూసివేసి ఈశ్వరుడు ధ్యానంలో మునిగిపోయారు. ఆ ధ్యానంలోనే స్వామి మూడు కన్నుల నుంచి కన్నీటి బిందువులు రాలాయి. శంభుని నేత్రాల నుంచి వచ్చిన కన్నీటి ధారలతో ఏర్పడిన వృక్షాలు కనుకే రుద్రాక్షలకు అంత పవిత్రత ఏర్పడింది.

# తెలంగాణలో కాంగ్రెస్ సునామీ రాబోతోంది





## బిఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం ఖాయం

## నోట్ల కట్టలతో గెలవాలనుకున్న వారికి ఓటమి తప్పదు

## రైతుబంధుపై కావాలనే బిఆర్ఎస్ డ్రామాలు

## ఖమ్మం ప్రచారంలో మాజీమంత్రి తుమ్మల

**ఖమ్మం,నవంబర్ 27(మరో ఉదయం):** తెలంగాణలో కాంగ్రెస్ సునామీ రాబోతుందని ఆ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని అన్నారు. తెలంగాన ఇచ్చిన సోనియాకు ప్రజలు జైకొట్టడం ఖాయమని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 20వ డివిజన్‌లో తుమ్మల రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 80 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించ బోతుందన్నారు. ఖమ్మంలో నలభై నుంచి యాభై వేల మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరనుందని స్పష్టం చేశారు. నోట్ల కట్టలతో గెలవాలనుకునే వారు ప్రజా బలం ముందు ఓడి పోవాల్సిందే అని తెలిపారు. అవినీతి సొమ్ముతో అధికార మదంతో ఖమ్మం లో తిరుగుతున్నారని మండిపడ్డారు. అరాచక అవినీతి పాలన తరమి కొట్టాలన్నారు. భూ కబ్జాలు లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల పిలుపునిచ్చారు. రైతుబంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప నిజంగా రైతులకు మేలు జరగాలన్న ఉద్దేశ్యం కెసిఆర్‌కు లేదని, అందుకే ఇసి అనుమతించినా చెల్లింపుల్లో ఆలస్యం చేసి, కాంగ్రెస్‌పై నెపం నెట్టాలని నిర్ణయించు కున్నారని అన్నారు. హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించు కుంటున్నట్టు ఈసీ ఆదేశాలు ఇవ్వడమే దీనికి నిదర్శనమన్నారు. ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప రైతులకు న్యాయం జరగదన్నారు. రాష్ట్రంలో రైతులు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పదిహేను రోజుల్లో ఇచ్చిన హామీ మేరకు డబ్బులను జమచేస్తుందని తుమ్మల అన్నారు. మంత్రి హరీశ్ రావు వల్లే రైతుబంధు ఆగిందని.. కాంగ్రెస్ వచ్చిన 15 రోజుల్లో పైసలిస్తమని తెలిపారు. రైతుబంధు పంపిణీకి ఈసీ ఇచ్చిన అనుమతిని కేసీఆర్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేక పోయిందన్నారు. ఏదో ప్రయోజనం కోరి చివరి వరకూ రైతుబంధును పంపిణీ చేయకుండా నిలిపివేస్తే.. ఈలోగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఈసీ వెనక్కి తీసేసుకుంది. ఈ నెల 24 నుంచి రైతుబంధు అనుమతికి ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చింది. అయితే సీఈసీ నిబంధనలు ఉలంగించి నందుకు అనుమతి రద్దు చేసింది. 'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ అనుమతి వెనక్కు తీసుకున్న నేపథ్యంలో ఈసీ నిర్ణయాన్ని స్వాగతించారు. 'రైతు బంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప నిజంగా రైతులకు మేలు చేయాలని ఉద్దేశం లేదని తేలిపోయిందని అన్నారు. మంత్రి హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతి వెనక్కు తీసు కుంటున్నట్లు ఈసీ ఆదేశాలివ్వడం దీనికి నిదర్శనం అన్నారు. ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప తెలంగాణలో రైతులకు న్యాయం జరగదన్నారు.

# అన్నవరంలో విశేషంగా సత్యనారాయణ వ్రతాలు

## యాదాద్రిలోనూ స్వామి వ్రతాలకు సర్వం సిద్ధం

**కాకినాడ,నవంబర్27(మరో ఉదయం):**

దేశంలో శివాలయాల్లో, విష్ణ్వాలయాల్లో ఈ మాసంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సముద్ర,నదీ తీరాల్లో స్నానాలు ఆచరించి పుణ్యతీర్థాలను దర్శించుకోవడం ఆనవాయితీ. అన్నవరం సత్యనారాయణస్వామి, యాదగిరి నృసింహస్వామి ఆలయాల్లో విశేషంగా వ్రతాలు నిర్వహిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలు ఈతిబాధల నుంచి బయటపడతారనే నమ్మిక. నమ్మకాన్ని మించింది లేదు. అందుకే కార్తీకంలో ఆచరించే వ్రతాలకు,పూజలకు విశేష ప్రాధాన్యం ఉంది. కాశి, శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం తదితర ఆలయాల్లో దర్శనాలకు ఈ మాసం అనుకూలం. శివార్చకులు ఈ మాసంలో అభిషేకాలతో శివుడికి ప్రీతికరమైన అభిషేకాలు నిర్వహిస్తారు. సకల చరాచర జగత్తుకు లయకారకుడు ఆ పరమేశ్వరుడు. భక్తుల పాలిట పెన్నిధి, భోళా శంకరుడైన ఈశ్వరుడు భక్తులకు కోరిన వరాలు ఇస్తుంటాడు. కొందరు శివలింగాన్ని తెచ్చుకొని ఇంట్లో ప్రతిష్టిస్తుంటారు. అలా చేసే వారు నిత్యం అభిషేకంతో పాటు ఆరాధనలు, ఆరగింపులు చేయాలి. పరమేశ్వరుడికి ప్రతీకగా ఉన్న శివలింగం సర్వ సుభప్రదమైనదని శాస్త్రాలు తెలుపుతున్నాయి. ఇంట్లో ఉన్న శివలింగానికి నిత్య పూజ జరగాల్సిందే.ఈ మాసంలో అభిషేకాలు నిర్వహించి నిత్యం ఆ పరమశివుడికి ఏదైనా తీపి పదార్థం లేదా ఫలం ప్రసాదంగా ఉంచి పూజ చేయాలి. అలా నిత్యం పూజ చేసే శక్తి ఉన్న వారే శివలింగాన్ని ఇంట్లో ఉంచుకోవాలని పురాణాలు సూచిస్తున్నాయి. స్కందపురాణం ప్రకారం శివలింగాన్ని ఇంట్లో పెట్టుకొని పూజించుకోవచ్చని సూచిస్తోంది. బుద్ధి కర్మానుసారిణీ... అంటారు. అంటే గతజన్మ కర్మఫలం మనిషిని నడిపిస్తుంది. ఎన్నో పుణ్యకార్యాలు చేస్తున్నప్పటికీ కష్టాలు పడుతున్నవారు పూర్వ జన్మలో ఇంతకుమించిన పాపఫలాన్ని మూటగట్టుకున్నారని అర్థం. ఇప్పుడు దుష్కర్మలు ఆచరిస్తూ కూడా సుఖంగా జీవిస్తున్న వారు గత జన్మలో సత్కార్యాలు చేసి ఉంటారు.కానీ పైజన్మకు మోయలేనంత పాపభారాన్ని సిద్ధం చేసుకుంటున్నారని వారికి తెలియదు. ఈ కర్మఫలాన్ని నిష్పక్షపాతంగా ఇవ్వడమే భగవంతుడు చేస్తున్న పని. కానీ పాపపుణ్యాల తేడా తెలుసుకుని విచక్షణా జ్ఞానంతో ప్రవర్తించగలిగే అవకాశం, శక్తి దేవుడు మనిషికి మాత్రమే ఇచ్చాడు. అందుకే ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఈ జన్మలో సత్కార్యాలు చేస్తే మరుజన్మకు పుణ్యం సంపాదించు కోగలరు. మనం చేసే తప్పొప్పులకు పూర్తి బాధ్యత మనదే.

# మద్యం అమ్మకాలపై నియంత్రణ

## నవంబర్30తో ముగియనున్న కాంట్రాక్ట్

## స్టాక్ పెట్టేందుకు షాపు యజమానుల విముఖత

**నాగర్‌కర్నూల్,నవంబర్27(మరో ఉదయం):**

ఎన్నికల సమయం కావడం..మద్యం అమ్మకాలపై నియంతరణ ఉండడంతో తగిన మోతాదులో ఇక్కడ మద్యం అందుబాటులో ఉండడం లేదు. అమ్మకాలపై స్లాబ్ పెట్టడంతో ప్రతి షాపుకు రోజుకు 100 కాటన్లకు మించి మందు ఇవ్వడం లేదు. మందు సరఫరా లేక పోవడంతో డిమాండ్ పెరిగింది. దీనికితోడు రాజకీయ పార్టీల నేతలు ముందే మద్యాన్ని దాచి పెట్టారన్న ప్రచారం కూడా ఉంది. మద్యం సరఫరాలేక కొన్నిచోట్ల షాపులు మూసేస్తున్నారు. ప్రధాన పార్టీల నేతలు డంప్ చేయిస్తూ ఇతర పార్టీలకు లిక్కర్ దొరకకుండా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. తప్రతి ఏడాది 20శాతం సేల్స్ పెంచాలని అగ్రిమెంట్‌లో ఉంటుంది. దానికి అనుగుణంగా అమ్మకాలు పెంచేందుకు టార్గెట్స్ ఇస్తారు. అయితే ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్ట్ షాపులు మూయించారు. పాత లైసెన్సుల గడువు ఈ నెల 30తో ముగుస్తుంది. డిసెంబర్ 1 నుంచి కొత్త లైసెన్స్ దారులు షాపులు తీసుకుంటారు. మద్యం లిఫ్ట్ చేసి అమ్ముడవకపోతే మిగిలిపోతుందనే ఉద్దేశంతో వైన్స్ షాప్స్ ఓనర్లు మద్యం లిఫ్ట్ చేసేందుకు ముందుకు రావడం లేదని ఎక్సైజ్ అధికారులు అంటున్నారు. అయితే తీసుకున్న స్టాక్‌లో ఎక్కువ మొత్తం ఎలక్షన్స్ కోసం తరలించారనే ప్రచారం జరుగుతోంది. నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాలతో పాటు తెల్కపల్లి, బిజినేపల్లి, వ్టటెం, వెల్దండ వంటి ప్రాంతాల్లో ఈ కోటా ఒక్క పూటకు కూడా చాలదు.గ్రామాల జనాభా, ఓటర్ల సంఖ్యను బట్టి గ్రామ స్థాయి నాయకులు తమకు ఇంత మందు ఇవ్వాలని ముందే టార్గెట్లు పెడుతున్నారు. ఇవ్వడానికి డబ్బులు, పోయడానికి మందు లేకపోతే ఇబ్బంది పడతామని దబాయిస్తున్నారు.

# అన్నవరంలో కొనసాగిన భక్తులు రద్దీ

## వేకువ జామునుంచే దర్శనాలకు అనుమతి

**అన్నవరం,నవంబరు 27(మరో ఉదయం):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో భక్తుల రద్దీ కొనసాగింది. ప్రాఃతకాలం నుంచే స్వామి దర్శనానికి భక్తులు క్యూకట్టారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా వరుసగా రెండోరోజు సోమవారం నలుమూలల నుంచి విచ్చేసిన అశేష భక్తులతో భక్తజనసంద్రమైంది. రద్దీని దృష్టిలో ఉంచుకుని వేకువజాము నుంచే సర్వదర్శనాలు ప్రారంభించారు. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. సత్యదేవుడి సన్నిధి రెండో కార్తీక సోమవారం పర్వదినం కావడంతోపాటు పౌర్ణమి, స్వామివారి గిరిప్రదక్షణ తదితర పుణ్యదినం కావడంతో రద్దీ సోమవారం కొనసాగనుంది. స్వామివారి వ్రతం ఆచరించుకోవడానికి ఆదివారంరాత్రికే భక్తులు సత్యదేవుడి సన్నిధికి చేరుకున్నారు. అధికసంఖ్యలో భక్తులు వసతి దొరక్క ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉచిత డార్మెటరీలు కొందరు వినియోగించుకున్నారు.కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్భంగా సోమవారం సాయంత్రం పంపాహారతులు కార్యక్రమంఘనంగా చేపట్టనున్నారు. సాయంత్రం 6గంటలకు స్వామి,అమ్మవార్లను పంపాతీరం వద్దకు పండితులు తీసుకునివచ్చి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. అనంతరం నదీమతల్లికి ఏక, బిళ్వ, సర్ప, నాగ, నక్షత్ర తదితర ఏడు రకాలైన హారతులిస్తారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అనంతరం స్వామి, అమ్మవార్లను తిరిగి కొండపైప్రదానాలయాలనికి తీసుకెళతారు. సత్యదేవుడి సన్నిధిలో ఆదివారం జ్వాలాతోరణం కార్యక్రమం వేడుకగా జరిగింది.

# దీపం జ్ఞానానికి ప్రతీక

### శివకేశవులకు ప్రీతిపాత్రం కార్తీకం

### కార్తీక దీపాలకు అందుకే ప్రత్యేకత

**శ్రీశైలం,నవంబర్27 (మరో ఉదయం):**

శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీకం. ఈ నెలలో చంద్రుని వెన్నెలకాంతులు పౌర్ణమి రోజున నిండుగా భూమిపైకి ప్రసరిస్తాయి. స్వచ్ఛమైన పాలనురుగు లాంటి వెన్నెలను మనం పౌర్ణమి రోజున వీక్షించగలం. శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఇక్కడ దీపాలంకరణ చేపట్టారు. క్షీరసాగర మధన సమయంలో వెలువడిన హాలహలాన్ని పరమేశ్వరుడు సేవించి తన గొంతులో

వుంచుకున్నాడు. అయితే ఆ విష ప్రభావానికి శివుడు అస్వస్థతకు గురయ్యాడు. అగ్ని స్వభావం గలిగిన ఆ విషం నుంచి మహేశ్వరుడిని కాపాడమని అమ్మవారు అగ్నిదేవున్ని ప్రార్థించింది. అనేక సపర్యల అనంతరం శివుడు కోలుకున్నాడు. అగ్నిస్వభావం వున్న కృతికానక్షత్రానికి పార్వతీదేవి కృతజ్ఞతగా కార్తీక పౌర్ణమి నాడు జ్వాలాతోరణం ఏర్పాటుచేసింది. అందుకనే ఈ పౌర్ణమిని అత్యంత విశిష్టమైనదిగా పేర్కొంటారు. ఈ రోజున మహిళలు పగలంతా ఉపవాస దీక్షలో వుండి రాత్రి దీపారాధన చేయాలి. ఇంటి ముందు వాకిట్లలో, పుణ్యతీర్థాల్లో, దేవాలయప్రాంగణాల్లో , నదీతీరాల్లో, పుష్కరిణుల్లో దీపాలను వెలిగిస్తారు.ఇదో అద్భుతఘట్టం. కార్తీక మాసం ఆధ్యాత్మికపరంగా విశిష్టమైన నెల. ఈ మాసంలో అత్యంత పవిత్రమైనది కార్తీకపౌర్ణమి కావడంతో భగవంతుని కృపకు ఎంతో ఉపకరిస్తుంది. ఈ రోజున తమ శక్తికొలది దానాలు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మార్కండేయ పురాణగ్రంథం దానం చేస్తే మంచిదని ధర్మగ్రంథాలు పేర్కొంటున్నాయి. సంవత్సరంలో ప్రతి మాసానికీ ఒక్కొక్క విశిష్టత ఉంటుంది. అన్ని మాసాల్లోనూ కార్తికమాసానిది ఓ విశిష్టశైలి. ఇది హరిహరులకు ప్రీతికరమైన మాసమంటారు. హరి స్థితికారకుడైతే, హరుడు శు భంకరుడు. వీరిద్దరి ఆరాధన అంటే- మనం చరించే 'స్థితిగతి' సవ్యంగానూ, ఆచరించే ప్రతీ కర్మ శుభాలనిచ్చేదిగానూ ఉండాలన్న ఆశయసిద్ధికై అంతర్ముఖయానం గావించుకోవాలన్న దానికి ప్రతీక ఈ మాసమని చెబుతారు. కార్తికస్నానం, దీపం, వ్రతం, పౌర్ణమి, సమారాధన, ఉపవాసాలు, జాగరణలు భక్తితత్వాన్ని పెంచేవిధంగా ఉంటాయి. కార్తిక సోమవారాలు మరింత ప్రత్యేకం. మాసంలో ప్రాతఃకాలపు స్నానాలకు ఎంతో ప్రాముఖ్యమిస్తారు. ప్రాతఃకాలంలో చేసే స్నానం రుషీస్నానం, ఉత్తమమైంది. ఈ మాసం ప్రవేశించేనాటికి వర్షరుతువు సమాప్తమవుతుంది. వర్షజలధారలు సమస్తమూలికల సారాన్ని, భూపొరల్లోని ధాతువుల సారాన్ని కలగలుపుకొని నదుల్లోకి అంతర్వాహినిగా వచ్చిచేరతాయి. షధజలంలా జలప్రవాహాలు పరిఢవిల్లుతాయి. ప్రవాహవేగానికి ఎదురుగా నిలబడి స్నానమాచరిస్తే- జలప్రవాహాల్లో ఔషధీయగుణాలు, విద్యుత్ తరంగాలు దేహానికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. స్నానానంతరం రావిచెట్టు, తులసి, ఉసిరిక చెట్ల వద్ద దీపారాధన, దైవారాధన చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వృక్షసంపద ఆరోగ్య భాగ్యాన్ని కలుగజేస్తుంది. యజ్ఞ ద్రవ్యంగానూ ఉపయోగపడుతుంది. జ్ఞానానికి చిహ్నం దీపం. సర్వసంపదలు జ్ఞానంవల్ల లభిస్తాయి. ఈ మాసంలో దీపదానం ప్రాశస్త్యం చాలా ఉంటుంది. ఈ మాసం ఆసాంతం దీపారాధన చేసి చివరిరోజున వెలుగుతున్న వెండి ప్రమిదను దానంచేస్తే- అనంతపుణ్యఫలం, సకల ఐశ్వర్యాలు కలుగుతాయంటారు. జ్ఞానం సకల సంపదలకు నెలవు కాబట్టి, ఆ జ్ఞానాన్ని పదుగురికీ పంచి ప్రకాశవంతమైన జీవనవిధానాన్ని సమాజంలో నెలకొల్పాలన్న సందేశం ఇందులో ఉంది. మానవాతావరం దృష్ట్యా ఏక భుక్తమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష. ఈ కాలంలో జఠరాగ్ని మందంగా ఉంటుంది. దాన్ని చురుగ్గా ఉంచేందుకు ఏకభుక్తమే ఔషధం. అన్నార్తుల క్షోభ ఎటువంటిదో తెలుసుకోవాలన్నది ఉపవాసాల పరమార్థం. ఉపవాసం అంటే ఆహారంలేకుండా దినం గడపడమని కాదు- భగవస్సాన్నిధ్యంలో ఆ రోజును గడపడం. కార్తిక సోమవారాలది పెద్ద సందడి. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు. మారేడు దళాలతో పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుందని పురాణప్రవచనం. శివుడు ప్రేమ మయుడు. విశ్వప్రేమతత్వం అలవరచుకోవడమే శివసాయుజ్యం- అదే జీవన పరమార్థం.కార్తిక పౌర్ణమిరోజున శ్రీమహావిష్ణువును షోడశోపచారాలతో పూజిస్తే యశస్సును, సామ్రాజ్యవైభవాలను పొందుతారని 'పురంజయుని' చరిత్ర తెలియజెబుతోంది. ఇది చాతు ర్మాస్యం. కార్తిక శుద్ధ ఏకాదశితో చాతుర్మాస్య వ్రతం పరిసమాప్తమవుతుంది. మానవ జీవితకాలంలో సగం ఆయుష్షు నిద్రకే సరిపోతుంది. మేల్కొని ఉండే జాగ్రదావస్థ, జీవిత స్థితిగతులను సువ్యవస్థీకృతమైన విధానంలో నడుపుకోవాలి.

